

చిన్నారులకు సంబంధించిన ఏ చిన్న సమస్యకైనా అత్యాధునిక పరికరాలతో.. అనుభవజ్ఞులైన సిబ్బందితో.. మహానగరాలకు ధీటుగా వైద్య సేవలు అందిస్తోంది కొత్తగూడెంలోని సూర్య చిల్డ్రన్స్ అండ్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి. చిన్నపిల్లల్లో వచ్చే అనేక రకాల వ్యాధులకు, సీజనల్ వ్యాధులకు అనుభవజ్ఞులైన వైద్యులచే అత్యాధునిక వైద్య సౌకర్యాలు కల్పిస్తూ గూడెం వాసులతో పాటుగా భద్రాచలం, ములుగు, ఇల్లందు, మణుగూరు, చంద్రుగొండ, జూలూరుపాడు, సుజాతనగర్, అశ్వారావుపేట, ఏన్కూరు, టేకులపల్లి వంటి తదితర ప్రాంత ప్రజలందిరిచేతా అతి తక్కువ ధరలకే కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తూ ప్రశంసలు అందుకుంటోంది. స్థాపించిన నాటి నుంచి నేటి వరకు వందలాది మందికి అరుదైన చికిత్సలు.. వేలాది రోగులకు అధునాతన వైద్య సేవలు అందించి తనదైన ముద్ర వేసుకుంది. చిన్నపిల్లల్లో వచ్చే ఎలాంటి వ్యాధులకైనా, సీజనల్‌గా వచ్చే రోగాలకు సైతం అతి తక్కువ ధరలకే చికిత్స అందించడమే కాకుండా అనునిత్యం అందుబాటులో వైద్యులు, ల్యాబ్, ఫార్మసీ ఉంటూ గత నాలుగేండ్లుగా ఏజెన్సీ ప్రాంత వాసుల చిన్నారులకు వైద్య సేవలు అందిస్తోంది సూర్య చిల్డ్రన్స్ అండ్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్య చిల్డ్రన్ అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్ ప్రస్థానంపై కెరటం ప్రత్యేక కథనం...

శామ్, జూన్23
(కెరటం ప్రతినిధి)

- మహానగరాలకు ధీటుగా సేవలందిస్తున్న ఏకైక ఆస్పత్రి
- అత్యాధునిక వైద్య సదుపాయాలు ఏజెన్సీ ప్రాంత వాసులకు సేవలు
- అనునిత్యం అందుబాటులో వైద్యులు, ల్యాబ్, ఫార్మసీ
- అనుభవజ్ఞులైన సిబ్బందితో అతి తక్కువ ధరలకే చికిత్స
- నాలుగేండ్లుగా కొత్తగూడెం జిల్లా వాసులకు వైద్య సేవలు

# చిన్నారుల ఆరోగ్యానికి

కేరాఫ్

# సూర్య

## చిల్డ్రన్ అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్

**చిన్నారుల్లో అనారోగ్య సమస్యలకు ఆధునిక వైద్యం....**

పెద్దవారితో పోల్చుకుంటే చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండడంతో పాటుగా రోగాల ప్రభావం అధికంగా వారిపై ఉండడం ఎక్కువగా చూస్తుంటాం. సీజనల్ పరంగా వచ్చే వ్యాధులు, సాధారణ రోగాలు, ఇతరత్రా అనారోగ్య సమస్యలు వంటివి మనం చిన్నారుల్లో తరచూ చూస్తుంటాం. ఇలాంటి అనేక రకాల రోగాలను చేసేందుకే



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో తక్కువ ధరకే ఆధునిక వైద్యం అందిస్తూ చిన్నారులకు ఆరోగ్యం పంచుతోంది సూర్య చిల్డ్రన్ అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్. ప్రధానంగా కొత్తగూడెంతో పాటు ములుగు, ఏటూరి నాగారం, చత్తీస్‌గడ్, చింతూరు, వాజేడు, భద్రాచలం, బూర్గం పాడు, అశ్వారావుపేట, సత్తుపల్లి, చర్ల, గార్ల, బయ్యారం, మహబూబాబాద్ ప్రాంతాల నుంచి ఎక్కువగా పేషంట్లు వస్తుంటారు. వీరందరూ ఏ నమ్మకంతో తమ వద్దకు వస్తున్నారో అదే నమ్మకాన్ని నిలబెడుతూ, వారికి తక్కువ ధరలకే ఆరోగ్యం పంచుతూ... సూర్య చిల్డ్రన్ అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్ తన కంటూ ప్రత్యేకతను సంపాదించి ప్రశంసలు అందుకుంటోంది. అందుకే ఈ ప్రాంత ప్రజల్లో ఈ ఆస్పత్రి అంత నమ్మకం, భరోసా కూడా. స్థాపించిన అనతి కాలం లోనే వేలాది మంది చిన్నారులకు వైద్య సేవలు అందించి వారి తల్లి దండ్రుల మోములో చిరునవ్వులు నింపుతూ.. అందరిచేతా మన్ననలు అందుకుంటోంది సూర్య చిల్డ్రన్ అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్.

**నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వైద్య సేవలు..**

సూర్య చిల్డ్రన్ అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్‌కు వచ్చే వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ చిన్నారులకు భవిష్యత్తుకు మంచి ఆరోగ్యాన్ని అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. లాభాపేక్షకు తావే లేకుండా.. చిన్నారులకు ఆరోగ్యం పంచి, వారి తల్లిదండ్రులకు హాస్పిటల్ పట్ల ఉన్న నమ్మకాన్ని మరింతగా పదిలపరుచుకోవడం కోసం కృషి చేస్తోంది. నాలుగేండ్ల కాలంలో వేలాది మందికి వైద్య సేవలు అందిస్తూ.. అందరిచేతా ప్రశంసలు అందుకుంటోంది సూర్య చిల్డ్రన్ అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్.

